# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 28 జూలై 2025


## జయంతి ఎక్స్‌ప్రెస్ ఏసి బోగిలో మంటలు

రాజంపేట, జూలై 27 ప్రభాతవార్త



నందలూరులో నిలిచిపోయిన జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు

తమిళనాడులోని కన్యాకుమారి నుంచి ముంబై బయలుదేరిన జయంతి జనత ఎక్స్‌ప్రెస్ రైలు ఏసీ బోగీలో మంటలు రేగాయి. ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో రాజంపేట నుంచి బయలుదేరిన కొద్దీ సమయానికి హస్తవరం రైల్వే స్టేషన్ సమీపంలో పొగమంటలు రావడం ప్రయాణికులు చూశారు. వెంటనే హస్తవరం రైల్వే స్టేషన్లో రైలు నిలిపివేశారు. కొద్దిసేపు తర్వాత నలుగురు రైల్వే స్టేషన్ కు తీసుకువెళ్లారు. అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని రైలు భోగిలో చక్రాల భాగంలో పొగ రావడం చూసి ఆర్పీ వేశారు. సాంకేతిక లోపంతో మంటలు చెలరేగినట్టు గుర్తించిన రైల్వే అధికారులు. అనంతరం ఆలస్యంగా ముంబైకి రైలు బయలుదేరింది.



కడప నగరంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి రామానాయుడు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు వాసు, నాయకులు

# ప్రజల ఆశయాలు నెరవేర్చేందుకే ఇంటింటికి

### రైల్వేకోడూరు నియోజక వర్గానికి సోమశిల వెనుక జలాలు

### గుంజన రక్షణ పనులకు త్వరలో గ్రీన్ సిగ్నల్

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

రాజంపేట, జూలై 27 ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక సీట్లు కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చారని, వారి బాధ్యత నెరవేశాల్సిన అవసరం తమ భుజస్కందాలపై ఉందని, అందుకే మెరుగైన సుపరిపాలన అందించేందుకే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు పనిచేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె మండలాల్లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడుకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా లేదని, వర్షాధారంతోనే నీటి వనరులు నిండాల్సిన పరిస్థితి ఉందని, నియోజకవర్గంలోనే ఉన్న సోమశిల వెనుక జలాలు నియోజకవర్గానికి మళ్లించి సస్యశ్యామలం చేయాలని రైల్వేకోడూరు టిడిపి ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముఖరూపానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైల్వే కోడూరులో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, పార్టీ సీనియర్ నేత రైల్వే కోడూరు టిడిపి నేత కస్తూరి విశ్వనాథ్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గుంజినేరుకు వరద వచ్చినప్పుడు పట్టణానికి ప్రమాదం పొంచి ఉందని రక్షణ కోడలు నిర్మించాల్సిన అవసరం ఉందని చెంగల్రాయుడు మంత్రిని తీసుకువెళ్లి చూపించారు. త్వరలో ఈ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఓబులవారిపల్లె మండలం లో పర్యటించారు. మంగపేటలో సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వారి సమస్యలు తెలుసుకుని, గతంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల స్పందనను తెలుసుకున్నారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, ఇది ప్రజలు కూటమి పై చూపుతున్న నమ్మకాన్ని నిలుపుకునేందుకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడమే మా బాధ్యత అని పేర్కొన్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమ, ఆదరణే మాకు బలమని, ఈ రోజు మీరు ఇచ్చిన గౌరవం మా బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల మధ్యకి వచ్చి, ప్రతి



సుపరిపాలలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి రామానాయుడు

ఇంటిలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే తమ లక్ష్యం అన్నారు. ఓబులవారిపల్లె మండలం పర్యటన సందర్భంగా కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి నివాసానికి మంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముక్కవారిపల్లి నీవాసనికి వచ్చిన మంత్రివర్యులు రామానాయుడుకి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి, ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. మంత్రి వెంట పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, గునిపాటి చేంద్రాయుడు, అనమలగుండం చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర రాజు, చరణ్, పలువురు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమ, ఆదరణే మాకు బలమని, ఈ రోజు మీరు ఇచ్చిన గౌరవం మా బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల మధ్యకి వచ్చి, ప్రతి ఇంటిలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే మా లక్ష్యం అన్నారు. ఓబులవారిపల్లె మండలం సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి నివాసానికి మంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు రామానాయుడుకి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి, ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.





కోడూరులో గుంజనేరు పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల

## భారతదేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్. మాధవ్..



కడప కార్పొరేషన్ జూలై 27 ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ అన్నారు. 2028 నాటికి, భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సారథ్యం రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కడప జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఉదయం శివ శివాని స్కూల్ గ్రౌండ్ లో ఆసనాలు చేశారు. అనంతరం వాయుపుత్ర కేఫ్ లో కార్యకర్తలతో ఛాయ్ పే చర్చా కార్యక్రమంలో స్థానిక పరిస్థితులపై చర్చించారు. తొలి గడప దేవుని కడప లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకొని సారథ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సహజ కవి యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, శశి భూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, బీరం సుబ్బారెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బొమ్మన సుబ్బరాయుడు, కార్యకర్తలతో యోగి వేమన, వై జంక్షన్ నుంచి ఆదిత్య ఫంక్షన్ హాల్ వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లారు. విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన దిశగా నా ఆలోచనలు, ప్రణాళికలను కార్యకర్తలతో పంచుకుంటున్నట్లు చెప్పారు. 11 ఏళ్ల మోదీ పాలనలో దేశం భలే శక్తిగా ఎదిగిందని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. జాతీయ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. దేశ జిడిపి పెరుగుతుందన్నారు. భారతదేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తు లభించింది అన్నారు. దేశ సంస్కృతిని పరిరక్షిస్తుందని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంతో పాటుగా రాయలసీమ జిల్లాలకు కేంద్రం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. కొప్పర్తి పారిశ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిందన్నారు. కడప ఎయిర్పోర్ట్ సుందరీకరణ, కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రతి గ్రామానికి బిజెపి జెండా వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో అందరికీ సమున్నత స్థానం లభిస్తుందని, సాధారణ కార్యకర్తను అయినా నన్ను రాష్ట్ర అధ్యక్షునిగా చేశారన్నారు. కార్యకర్తలు అందరికీ గుర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, శశి భూషణ్ రెడ్డి, నాయకులు లంకా దినకర్, శ్రీనాథ్ రెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చలపతి, బొమ్మన సుబ్బరాయుడు, బాలకృష్ణ యాదవ్, బీరం సుబ్బారెడ్డి, మునగ సతీష్, శాలివాహన, లక్ష్మణరావు, అమర్నాధ్ రెడ్డి, పవన్ కుమార్, బొమ్మన విజయ్, సురేంద్ర, ప్రవీణ్, కళ్యాణ్, కృష్ణారెడ్డి, చాగలమర్రి ఓబులేసు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రయోజనము లేని వర్షాలు..!

### ఆయకట్టు రైతుల్లో ఆందోళన... కరుణించని వరుణ దేవుడు... ఎదురుచూస్తున్న అన్నదాతలు... ఈ ఏడాది ఖరీఫ్ హుళక్కేనా

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలో రెండు నెలలుగా ఆకాశంలో కమ్ముకుంటున్న మబ్బులతో కూడిన నల్లని మేఘాలు చూసి అన్నదాతలు మురిసిపోవడమే తప్ప భారీ వర్షాల జాడే లేదు. కరుణించని వరుణ దేవుడికి వేడుకుంటూ భారీ వర్షాల కోసం అన్నదాతలు ఎదురుచూపులు చూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుండి అడపాదడపా పడుతున్న వర్షాలు ఏమాత్రం వరి సాగుకు ఉపయోగపడటం లేదు. ప్రస్తుతము పడుతున్న చిరుజల్లులతో కూడిన ఓ మోస్తర్ వర్షాల వల్ల ఇక్కడి చెరువులు, మడుగులు వాగుల్లోకి వరి సాగుకు అవసరమైన సాగునీరు రాని పరిస్థితి. జూలై నెల ముగుస్తున్నా భారీ వర్షాల జాడలేదు. పడుతున్న వర్షాలు ఏమాత్రం ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడలేని స్థితి. దీంతో ఆయకట్టు రైతులు రోజురోజుకు దిగాలు ఎక్కువవుతున్నది . అన్నమయ్య జిల్లాలో ప్రధానమైన చెయ్యేరు, గుంజన, పుల్లంగేరు, పించా నదులు వర్షాధారంపై ఆధారపడి ఉన్నాయి. చెయ్యేరు నది మూడు ఉపనదుల నీటితో బాలరాజు పల్లె లోయలో ప్రవహిస్తుంది. గుండ్లమల దగ్గర పెన్నేరులో కలిసే చెయ్యేరు నది ఆధారంగానే వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య, పింఛ ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. అన్నమయ్య జిల్లా ఆయకట్టు రైతాంగానికి అంతో ఇంతో ఆదుకుంటూ వచ్చిన ఈ అన్నమయ్య, పింఛా జలాశయాలు పునరుద్ధరణ జరగకపోవడం ఇక్కడి రైతాంగం దురదృష్టంగా చెప్పవచ్చు. నల్ల నేలలు, ఎర్ర నేలలు కలిగిన 30 మండలాలతో 51 గ్రామపంచాయతీలు కలిగిన అన్నమయ్య జిల్లాలో తొలకరి జల్లులు నిలిచిపోవడంతో రైతాంగాన్ని ముఖ్యంగా ఆయకట్టు రైతాంగంలో ఖరీఫ్ పంటపై నిరాశ, నిస్పృహలు అనుకుంటున్నాయి. ప్రయోజన వర్షాలు పడకుంటే భూగర్భ జలాలు కూడా తగ్గిపోయి బావులు, బోర్ల కింద కూడా వరిసాగుకు ఇబ్బందులు తప్పవు. జిల్లా సగటు వార్షిక వర్షపాతం 743.7 మి. మీ. ఖరీఫ్ కాలంగా భావించే నైరుతి రుతుపవనాల వర్షాకాలాన్ని ఇక్కడ జూన్ నుండి సెప్టెంబర్ వరకు లెక్కిస్తారు. ఆ తర్వాత రబి కాలంగా పరిగణిస్తారు. గత ఏడాది కూడా ఆయకట్టు రైతాంగం ఖరీఫ్ పంట పండించుకోలేకపోయారు. ఆయకట్టు రైతాంగం సకాలంలో వర్షాలు పడితే ఖరీఫ్ పంటకు అవసరమైన సాగునీరు అందుకోగలుగుతామని గంపెడాశతో ఉన్నారు. వీరి ఆశలకు అనుగుణంగా జూన్లో ఋతుభవనాలు వచ్చి ఖరీఫ్ పంటకు అవసరమైన వర్షాలు పడకపోవడం ఇక్కడి రైతుల దురదృష్టం. దీంటో ఈ ఏడాది ఖరీప్ పంట పండించుకుందామా లేదా అన్న సందిగ్ధ పరిస్థితికి రైతు లోనయ్యారు. గత ఏడాది ఖరీఫ్ పంట పండించుకోలేకపోయినా రబీ పంటకు అవసరమైన భారీ వర్షాలు పడ్డాయి. ఖరీఫ్లో ఆయకట్టు రైతుల ప్రయోజనాలు కాపాడే రీతిలో భారీ వర్షాలు పడే పరిస్థితి కనిపించకపోతుండటంతో ఈ ఏడాది కరువు తప్పదన్న ఆందోళనతో బతుకు భయాన్ని ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్నారు. ఇక వ్యవసాయ కూలీల పరిస్థితి దారుణంగా ఉంది. వ్యవసాయం మూలాన పడటం వల్ల వరి దిగుబడులు జిల్లాలో బా



గా తగ్గిపోయే పరిస్థితి. సరైన వర్షాలు లేక ఆయకట్టులో ఏడాది కేడాది వరి ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. కనీసం బావులు బోర్ల కింద అయినా వరి ఉత్పత్తి విస్తీర్ణం పెరుగుతుందంటే చాలామంది రైతులు ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. వర్షాభావ పరిస్థితులే బావులు, బోర్ల కింది రైతులను ఉద్యానవన పంటల వైపుకు చూపు మళ్లించేరా చేసిందని చెప్పవచ్చు. ఒకో మారు వ్యవసాయ శాఖ అధికారులు సైతం తక్కువ సాగునీరు అవసరమయ్యే ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచిస్తుండడంతో ప్రజల ఉద్యానవన పంటల వైపుకు రైతులు వెళ్లేలా చేసిందని చెప్పవచ్చు. అయితే వరి విస్తీర్ణం తగ్గిపోతుండడం ఏ మాత్రం ఇక్కడి వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చదని అంటున్నారు. ఉద్యానవన పంటలు పండిస్తున్న రైతులు కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా వరి పంట పండించే రీతిలో ఎదుర్కొనే కష్టాలతో పోల్చుకుంటే కొంతలో కొంత మేలని భావిస్తున్నారు. మొత్తానికి జూన్ మాసం మొదలైనప్పటి నుండి వర్షాలు అడపాదడపా పడుతున్నప్పటికీ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే రీతిలో పడని కారణంగా ఇక్కడ చెరువులు బోసిపోయి కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లోనైనా జిల్లాలో భారీ వర్షాలు పడి ఇక్కడి రైతులు కష్టాలకు పరిష్కారం లభిస్తుందని ఆశిద్దాం.

## ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం...

### సమస్య ఏదైనా పరిష్కారం బాధ్యత మాదే

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు



మందరం రాచపల్లిలో సుపరిపాలనలో తొలిడుగు కార్యక్రమంలో జగన్ మోహన్ రాజు

రాజంపేట, జూలై 27 ప్రభాతవార్త

ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం రాజంపేట మండలం లోని మందరం గ్రామపంచాయతీ రాచపల్లి ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మీ చెంతకే మీ ప్రభుత్వం వస్తుందని, మీ సమస్యను పరిష్కరించడం మా బాధ్యతగా ప్రభుత్వం గ్రామాలలోకి నాయకులను పంపిస్తుందని, సమస్యల పరిష్కారం కోసం మేము చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పథకాలకు కేంద్ర బిందువుగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బనర్సయ్య నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, అత్తిరాల దేవస్థానం మాజీ చైర్మన్ శంకర్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, బూత్ కన్వీనర్ రాంప్రసాద్, ముప్పాల శంకర్రాజు, సురేష్ రాజు, రమణ, పూల బాలాజీ, పరశురాం నాయుడు, పలువురు టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి 332 వ జయంతి మహోత్సవం

బ్రహ్మంగారిమఠం జూలై 27 ప్రభాతవార్త

శ్రీమాతా గోవింద మాంబ సమేత శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దివ్య అనుగ్రహంతో వీరి కుమారుడైన పూజ్యశ్రీ గోవిందస్వామి వారి ధర్మపత్ని శ్రీమాతా గిరిమాంబ దంపతుల ప్రథమ పుత్రికగా పరమేశ్వరి స్వరూపిణి, జగన్మాతగా ఖ్యాతిగాంచి వీరబ్రహ్మేంద్రస్వామి ఆధ్యాత్మిక వారసురాలుగా సాక్షాత్ పరమేశ్వరి ఎన్నో మహిమలతో ఎందరినో సత్కరించి జ్ఞాన దీప్తి లా బాసిల్లి జనులచే జగదీశ్వరిగా కీర్తింపబడినారు. శ్రీశ్రీశ్రీ ఈశ్వరీ మహాదేవి ఆంగ్ల శకం 1703 వ సంవత్సరం సరియగు శ్రీ స్వభాను నామ సంవత్సర శ్రావణ శుద్ధ పంచమి పర్వదినమున అవతరించినారు. కందిమల్లయపుర శ్రీ వీరబ్రహ్మ క్షేత్రం నందు ఆంగ్ల శకం 1789 వ సంవత్సరమునకు సరియగు శ్రీ సౌమ్య నామ సంవత్సర మార్గశిర బహుళ నవమి సుదీనమున పరిసమాప్తి లేని, అవతార మూర్తిగా సజీవ సమాధి నిష్ఠ వహించి భక్తుల నిత్య నీరాజనాలు స్వీకరించుచున్న దివ్య సన్నిధానం అగు శ్రీ ఈశ్వరి దేవి మఠం. అమ్మవారి అనుజ్ఞతో భక్తజన సహకారంతో స్వస్తిశ్రీ విశ్వవాస నామ సంవత్సర శ్రావణ శుద్ధ పంచమి పర్వదినం న జూలై 29మంగళవారం రోజున శ్రీ ఈశ్వరి దేవి మఠము నందు పూజ శ్రీ మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి శ్రీ బి. వి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో భక్తజన ద్రవ్య సహకారంతో అత్యంత వైభవముగా జరుగును. కావున భక్తులందరూ అమ్మవారి జయంతి మహోత్సవాలలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి దివ్య ఆశీస్సులతో తరించగలరని కోరుచున్నాము.



## అధిక ధరలు అమ్ముతున్న యూరియా పాస్పేట్ డీలర్ల పైన చర్యలు తీసుకోవాలి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ల రూరల్, జూలై 27ప్రభాతవార్త:

పోరుమామిళ్ల పట్టణం నందు రైతులకు 250 రూపాయలు ధర యూరియా. ఫాస్పేట్ ఇవ్వవలసి ఉండగా 450 రూపాయలు బలవంతంగా అధిక ధరలుతీసుకొని అమ్ముతున్నారని రైతు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్న డీలర్ల పైన వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవలసినదిగా అగ్రికల్చర్ వారిని కోరారు. జిల్లా అగ్రికల్చర్ వారు స్పందించి విచారణ చేపట్టి ధరల పట్టికను ఏర్పాటు చేసి అధిక ధరలు అమ్మిన వారి పైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగినదని, వెంటనే రైతులకు ధరల పట్టికను అన్ని డీలర్ల వద్ద ఏర్పాటు చేసి అధిక ధరలకు అమ్మకుండా కట్టడి చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి రైతులకు ప్రభుత్వ ధర ప్రకారమే యూరియా పాస్పేట్ రైతులకుఇచ్చే విధంగా మా వంతుగా కృషి తెలియజేశారు.

# 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.

**ఎందుకిలా?...** డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో



పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్ల కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు.
2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. 3. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# అక్రమ రవాణాకు వ్యతిరేకంగా..




**ఏడేళ్ల పాప ఆరుబయట ఆడుకుంటూ కనిపించకుండా పోయిందని ఒకరు. స్కూలుకెళ్లిన బాబు ఇంటికి రాలేదని తల్లడిల్లిపోతోన్న తల్లి మరొకరు తమ బిడ్డల జాడ తెలుసుకోమంటూ పల్లవిని ప్రాధేయపడుతుంటారు. వాహనంలో తరలిస్తోన్న పిల్లల్ని చూశామని కొందరు.. చిత్రహింసలకు గురవుతోన్న చిన్నారుల ఆచూకీ చెప్పేవారు ఇంకొందరు. ఆ వివరాలు ఆవిడకే ఎందుకు చెబుతారు?**

ఇంతకీ ఎవరీమె. ఆమె వారినెలా కాపాడుతుంది?
పల్లవి ఘోష్ హ్యూమన్ ట్రాఫికింగ్ కార్యకర్త. తప్పిపోయిన పిల్లల ఆచూకీ తెలుసుకోవడం, ప్రభుత్వాధికారుల సాయంతో అక్రమ రవాణాదారుల ఆటకట్టించడం, బయటపడినవారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ఆమె దినచర్య. బెంగాల్‌కి చెందిన పల్లవి కుటుంబం అసోంలోని లుమ్‌డింగ్‌లో స్థిరపడింది. అప్పటికి ఆమెకు పదమూడేళ్లు ఉంటాయేమో! సెలవుల్లో మేనమామ ఇంటికెళ్లింది. అప్పుడు చూసిందో సంఘటన. కిడ్నాప్ అయిన కూతురిని వెతుక్కుంటూ ఇల్లిల్లూ వెతుకుతోన్న ఓ తండ్రి వేదన అది. ఆ చిన్న వయసులోనే అది చూసి కదిలిపోయిన పల్లవి. తనవంతుగా ఆ అమ్మాయి జాడ తెలుసుకునే ప్రయత్నం చేసింది.



తను దొరకలేదు కానీ, ఆ ఘటన మాత్రం పల్లవి మనసుపై చెరగని ముద్ర వేసింది. తన కెరియర్ మార్గాన్నే మార్చేసింది. ఉన్నత చదువులకోసం పల్లవి ఢిల్లీ చేరింది. ఇక్కడ డిగ్రీ చేశాక, చెన్నైలో 'జెండర్ ఇష్యూస్' మీద పిజి చేసింది. ఆపై హ్యూమన్ ట్రాఫికింగ్ నిరోధానికి పనిచేసే 'శక్తివాహిని' అనే ఎన్జీవోలో వాలంటీరుగా చేరింది. తరవాత మరికొన్ని సేవా సంస్థల్లోనూ పనిచేసింది. ఈ క్రమంలోనే క్షేత్రస్థాయిలో దారుణ పరిస్థితులెన్నో ఆమెకు కనిపించాయి. ముఖ్యంగా పశ్చిమ్‌బంగ, ఈశాన్య రాష్ట్రాల నుంచి మహిళల్ని ఢిల్లీలో పని మనుషులుగా అమ్మేస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయింది. తరవాత అలాంటి వారినెందరినో గుర్తించి విడిపించింది. ఇక రాజస్థాన్, హరియాణాలది మరో రకమైన పరిస్థితి. బెంగాల్, అసోం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల నుంచి మహిళలను ఎత్తుకొచ్చి వయసుతో సంబంధం లేకుండా అక్కడి వాళ్లకిచ్చి పెళ్లిళ్లు చేస్తున్నారు. గ్రామాల్లో ఈ విషయం అందరికీ తెలిసినా ఎవరూ నోరు మెదపరు. అడ్డుకోరు. ఇక్కడి నుంచి వీరిని బయటకు తీసుకు రావడానికి ఎంతో సాహసం చేయాలి అనే పల్లవి శక్తివాహినిలో ఏడేళ్లు పనిచేశాక 2020లో సొంతంగా 'ఇంపాక్ట్ అండ్ డైలాగ్' అనే ఎన్జీవో స్థాపించి అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టింది.

**దాడులెన్నో ఎదుర్కొని...** బందీలుగా మారిన ఆడపిల్లలను ఇళ్లు, వ్యభిచార గృహాల నుంచి విడిపించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది పల్లవి. కొన్నిసార్లు ఈ ముఠాలు భౌతికదాడులకూ దిగాయి. ఎన్నో సార్లు చావునుంచీ తప్పించుకుంది. ఓ వ్యక్తి కోర్టు హాలులోనే కత్తి చూపించి బెదిరించాడు. 'నిజానికి చాలామంది ట్రాఫికింగ్‌ని అడ్డుకోవడం, దాన్ని ఛేదించడం సాహసోపేతమైన దని నమ్ముతారు. కానీ, దానికంటే బాధితులను గుర్తించే ప్రయాణమే కష్టతరమైంది అనే పల్లవి.. ఇందుకోసం సమస్య తీవ్రంగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తోంది. ఊరూరా తిరిగి వివిధ వర్గాల మహిళలు, స్కూలు విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా గురించి చెబుతోంది. అలాంటి పరిస్థితులను గుర్తించి స్పందించేలా.. రిక్షావాళ్లను, క్యాబ్ డ్రైవర్లను, ఆటోవాళ్లను చైతన్యపరుస్తోంది. ఎందుకంటే ఆడవాళ్లను ఎత్తుకుపోవాలంటే వీరి ద్వారానే పోవాలి. వీరు ఆపగలిగితే సగం కేసులు ఆగిపోతాయి అని చెబుతోంది.

**కొత్త జీవితాన్నిస్తోంది...** ఆడపిల్లల అక్రమ రవాణాను నిరోధించడం ఒకెత్తయితే వాళ్లని కాపాడి తీసుకొచ్చాక వారికి కొత్త జీవితాలు ఇవ్వడం మరొకెత్తు. సామాజిక దురాచారాలు, పేదరికం, నిరుద్యోగం, వలసలు, నిరక్షరాస్యత వంటి ఎన్నో సమస్యలు ఈ మానవ అక్రమ రవాణాకు దారితీస్తున్నాయి. ఇక, బాదితుల గురించి తెలిసినప్పుడు.. ఐపిసి(ట్రాఫికింగ్) సెక్షన్ 370 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు బుక్ చేయమని పోలీసు అధికారులను ఒప్పించడం, మిస్సింగ్ కేసుల డేటాను సంపాదించడమూ అంత తేలికేం కాదంటారామె. 'అక్రమ రవాణా నుంచి బయటపడ్డాక కూడా బాధిత మహిళలు సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో కొందరు కుంగుబాటుకి గురై ప్రాణాలూ తీసుకుంటుంటారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని నింపాలి. నేతపని, ఊలు అల్లడం, కుట్టు పని, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లిష్ కోర్సులు నేర్పించి.. వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తాం. స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన చేయూతనందిస్తాం. వాళ్ల పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నాం. ఇలా ఇప్పటివరకూ పదివేలమందికిపైగా అక్రమరవాణా బాదితులకు అండగా నిలిచాం. ప్రజల్లోనూ మార్పు వస్తే మరింతమందికి సాంత్వన కలిగించొచ్చు అంటోంది పల్లవి. □

### చెలి చిట్కా

మధుమేహానికి నాగముషినిచెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు. □

# కిచెన్ కింగ్ మసాల

ఫలానా మసాలాపొడి వల్ల కూరసూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి. ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మరిత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తేలిగ్గా ఎలా చేయాలంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా, 3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళ చొప్పున దాల్చినచెక్క, శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరప కాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేచాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీనినన తడ లేని గాలి చొరబడని డబ్బాలో భద్ర చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది.



# లిచీతో ఎన్నో ప్రయోజనాలు

**రోడ్డు పక్క బండ్లపై ఎక్కడ చూసినా లిచీ పండ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి కదూ! ఎరుపు, తెలుపు మేళవింపుతో జెల్లీలా కనిపిస్తూ తెగ నోరూరిస్తాయి. మరి తింటున్నారా? ఎందుకంటే.. ఈపండ్లు మనకి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.**



- చినుకులు మొదలయ్యాయి. వాటితోపాటే బోలెడు ఇన్‌ఫెక్షన్లూ పలకరిస్తాయి. వాటి బారిన పడొద్దంటే రోగనిరోధకత పెంచుకోవాల్సిందే. లిచీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడుతుంది.
- బి విటమిన్లు, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తకణాల ఉత్పత్తికి ఇవి సాయపడతాయి. అందుకే నెలసరి మొదలైన అమ్మాయిలకు వీటిని తప్పక ఇవ్వమంటారు. ఇంకా మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, ఫోలేట్ వంటి ఖనిజలవణాలకు ఇది మంచి వనరు. పైగా రుచీ బాగుంటుంది. అందుకే ప్రెగ్నెన్సీ సమయంలో తప్పక ఇవ్వాల్సిన పండ్లలో వీటినీ ఒకటిగా చెబుతారు.
- వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా కాపాడతాయి.
- విటమిన్-సి నల్లమచ్చలు, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. అందుకే స్కిన్‌కేర్ ఉత్పత్తుల్లోనూ దీనికి చోటిస్తారు. పైపూతల కంటే నేరుగా తీసుకోవడం మరింత మేలు కదా! అందుకే తరచూ ఆహారంలో చేర్చుకోండి. పైగా ఈ పండు బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది.
- ఇది మనసుకి చేసే మేలూ ఎంతో! దీని తీయనైన సువాసన అరోమా థెరపీలా పనిచేస్తుందట. విశ్రాంతి భావన కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తుందట. అంటే వీటిని తినడం ద్వారా శరీరానికే కాదు.. మనసుకీ మేలు జరిగేలా చేయొచ్చన్న మాట. అయితే ఎంత నచ్చినా వీటినీ పరిమితం గానే తీసుకోవాలి. రోజుకి 7కి మించకుండా తినాలి. □

# పితృత్వ సెలవులు

**ప్రసూతి అంటే అది స్త్రీల బాధ, పిల్లల సంరక్షణ తల్లి బాధ్యత అనుకునే రోజులు కావివి. మారిన పరిస్థితుల దృష్ట్యా డెలివరీ సమయానికి లేబర్ వార్డులో ఉండటమే** కాదు.. పసివాళ్ల సంరక్షణా తమదే అంటున్నారు నేటితరం నాన్నలు. అందుకే వారికీ ప్రసూతి సెలవుల్ని ఇవ్వడానికి ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు ముందుకు వచ్చాయి.



మనదేశంలో సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్-1972 40(సి) ప్రకారం బిడ్డ జన్మించిన లేదా దత్తత తీసుకున్న ఆరు నెలలలోపు 15 రోజుల పితృత్వ సెలవులు వినియోగించుకునేందుకు పురుషులు అర్హులు. సిక్కింలో మాత్రం ఒక నెల ఈ పెటర్నిటీ లీవ్స్‌ని మంజూరు చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ 6 వారాలు. టిసిఎస్ 15 రోజులు, విప్రో 8 వారాలు, జొమాటో 26 వారాలు, ఇన్ఫోసిస్ 5 రోజులూ ప్రసూతి సెలవుల్నిఇస్తున్నాయి. **2. ఇతర దేశాలల్లో ఎలా..**

- పెయిడ్ పేరెంట్ లీవ్‌ని ప్రపంచానికి పరిచయం చేసిన దేశం స్వీడన్. 1974 నుంచే ఈ చట్టం అమలులో ఉంది. కానీ 1995 నుంచి మాత్రమే తండ్రులు మూడు నెలలు సెలవు తీసుకోవడం తప్పనిసరి అయ్యింది. వీటినే 'డాడీ మంత్స్'గా పిలుస్తారు.
- ఫిన్లాండ్ తల్లిదండ్రుల్దిరికీ కలిపి పద్నాలుగు నెలల సెలవుని అందిస్తోంది. తల్లిదండ్రుల్దిరూ చెరో ఏడు నెలలు తమ బిడ్డలతో గడపొచ్చు.
- లిథువేనియాలో వందశాతం జీతంతో పెయిడ్ లీవ్‌ని ఏడాది పాటు తీసుకోవచ్చు. మరో రెండేళ్లు సెలవుల్ని పొడిగించుకోవచ్చు. అయితే, అప్పుడు వేతనం 70 శాతం చెల్లిస్తారు.
- జపాన్, దక్షిణ కొరియాలో తండ్రులు సంవత్సరం వరకు షేర్డ్ లీవ్ తీసుకోవచ్చు. మొదటి 6 నెలలకు 67 శాతం జీతం, తదుపరి 6 నెలలకు 50శాతం శాలరీ లభిస్తుంది.
- స్పెయిన్, నెదర్లాండ్స్.. 16 వారాలపాటు పితృత్వ సెలవులతో పాటు ఆ సమయంలో వందశాతం జీతం చెల్లిస్తున్నాయి.

# పిసిఓఎస్ తగ్గాలంటే..

పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఓఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి




మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్లు చొప్పున రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.

**శశాంకాసనం ...** ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ




శశాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెమక కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు

# మహాభారతము



**జనమేజయుడు ఎంతో మంచి రాజు** ' ఓ రాజా నీ తండ్రిని తక్షకుడు చంపాడు. నీవు సర్పయాగాన్ని చేసి తక్షకుడిని, అతని సహచర పాముల నన్నిటినీ సంహరించు అని అతని మంత్రులంతా సలహా ఇచ్చారు. జనమేజయుడు శ్రేష్ఠులను పిలిపించి శాస్త్రంలో చెప్పిన కొలతల ప్రకారం హోమ గుండాలను, యాగశాలను ఏర్పాటు చేసి మంచి ముహూర్తంలో యాగాన్ని ప్రారంభించాడు. సర్పాలన్నీ వచ్చి హోమగుండంలో పడి భస్మ మయ్యాయి. అంతలోనే ఆస్తీకుడు వచ్చి, జనమేజయరాజును, మెప్పించి, ఒప్పించి సర్పయాగాన్ని ఆపేశాడు. అగ్ని గుండంలో పడటానికి సిద్ధంగా వున్న తక్షకుడు యాగం ఆగిపోవటం వల్ల బ్రతికిపోయాడు. ఇది శ్రీ మదాంధ్ర మహాభారతము, ఆది పర్వములో వున్న కథ (పుటలు 29-32- రామకృష్ణమఠ ప్రచురణ). దీని నుంచి మనం ఈనాడు గ్రహించవలసిన ముఖ్య అంశాలెన్నో ఉన్నాయి. మంచి వాడైన రాజు మంత్రులిచ్చిన దుష్ట సలహాలను పాటించ దలిచాడు. తన తండ్రిని చంపినది తక్షకుడైతే ఏ పాపమూ చేయని ఇతర పాములను కూడా చంపమని చెప్పిన మంత్రులను దండించాల్సి ఉంటుంది. కానీ వారి సలహాకు తల ఒగ్గాడు. శ్రేష్ఠులు వాస్తు శాస్త్రం ప్రకారం శుభ ముహూర్తంలో పూజాది కార్యక్రమాలతో యాగాన్ని ప్రారంభించినా ఏ లక్ష్యంతో సర్పయాగాన్ని చేశాడో ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. తక్షకుడు మరణించ లేదు. మరి మహాభారత కథ ఏ నీతిని బోధిస్తున్నది? వాస్తు, జ్యోతిష్యం ఇలా మనం పరిగణనలోకి తీసుకోవలసినది? అందులో ఆరితేరిన ప్రవీణులు ఆ శాస్త్రాల్లో చెప్పబడినట్లు ఉత్తములైన ఋత్విక్కులతో యాగాన్ని చేయిస్తే లక్ష్యం నెరవేరలేదే? వ్యాస భగవానుని, భారతేతిహాస హృదయాన్ని మనం పసిగట్టక, సత్పంకల్పానికి కాక, దూరాలోచనలకు ప్రాధాన్యమిస్తే మూర్ఖులమే అవుతాం. దుష్ట సంకల్పంతో చేయబడే యజ్ఞ యాగాదులు కూడా ఫలించవు. భారతం నేర్పే నీతి అదే. అదే విషయాన్ని సహృదయుడైన ఒక వాస్తు పండితుడు రాజుకు ముందే సూచించాడు కూడా తక్షకుడిని చంపాలని యాగం చేస్తే, తక్షకుడుతప్ప అమాయకులంతా చచ్చారు.

# కళ్ల ఉపశమనం కోసం..

కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, లూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సింద్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగుతుంది. వీటి నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తా కారంలో కనురెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి.

కొబ్బరినూనె.. కళ్లు తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలో దూదిని ముంచి మూసి ఉననన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నినసార్లైనా చేయవచ్చు.

**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ



ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసి పోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్ లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి. వాటిని కళ్లపై పదినిమిషాలు ఉంచాలి. తరవాత చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. రోజులో కనీసం మూడు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకుంటే మంచిది. చేపలు, అవిసెలు, వాల్‌నట్స్‌తోపాటు ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలుండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటిలో తేమ పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. □

## మంత్రిని కలిసిన మండలాధ్యక్షుడు



పెనగలూరు జూలై 27 ప్రభాతవార్త

పెనగాలూరు చెరువు సమస్య గురించి నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీటింగ్లో పెనగలూరు చెరువు సమస్యపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడిన మండల అధ్యక్షుడు ఏంజెర్ల నారాయణరెడ్డి మండలంలోని పెనగలూరు చెరువు మండలంలోనే అతి పెద్ద చెరువు అని దాదాపు 1500 ఎకరాలు ఆయకట్ట ఉన్నది అని అయితే 2021లో అన్నమయ్య డ్యాం కొట్టుకొని పోయినప్పుడు ఆ నీరు మా పెనగలూరు చెరువు మీదికి వచ్చి చెరువు నాలుగు చోట్ల అత్యంత దారుణంగా తెగిపోయినదని నాటి నుంచి నేటి వరకు ఎలాంటి అభివృద్ధి పని జరగలేదని నీరు వచ్చే గేట్లు పూర్తిగా పనికిరాకుండా పోయినదని ఈ చెరువు దాదాపు 400 ఎకరాల విస్తీర్ణంలో ఉందని అని ప్రస్తుతం కంపచెట్లతో నిండిపోయి ఉన్నదని ఈ చెరువు మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు కరువులో ఉన్నారని మరియు మండల పరిధిలోని కొన్ని చెరువులు ఆక్రమణ గురైనయని నీటిపారుదల శాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లిన పెనగలూరు మండల అధ్యక్షులు ఏంజెల నారాయణరెడ్డి దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా వీటిపై చర్యలు తీసుకుని తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన మీడియాకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోలా మురళి, షేక్ షామీర్ భాష, తాటిపోయిన ధన, కొరముట్ల వెంకటసుబ్బయ్య, మల్లయ్య, కత్తి సుబ్బరాయుడు నాగేశ్వర్ నాయుడు, రాంప్రసాద్ నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ



పెనగలూరు జూలై 27 ప్రభాతవార్త

మండలంలోని ఆటో కార్మికులకు ఆదివారం పెనగలూరు ఎస్సై బీ రవి ప్రకాష్ రెడ్డి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు అదేవిధంగా బండికి ఆర్సి ఇన్సూరెన్స్ తదితర పత్రాలు కూడా కలిగి ఉంటే డ్రైవర్ కు బండికి ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి వై చలపతి ఉన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ఎడ్యుకేషన్ జూలై 27 ప్రభాతవార్త:



అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్‌ను ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి నీ కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన వారికి వినతి పత్రం సమర్పించారు పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 2024 నుండి గ్రాట్యుటి, లీవ్ ఎన్కాష్మెంట్ మొత్తాలను కాలంగా చేయలేదు. అందువలన సంవత్సరం కాలంగా పదవీ విరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. అందువలన ఆ మొత్తాలను ప్రభుత్వము నుండి వెంటనే విడుదల చేయించాలి. ఉద్యోగ ఉపాధ్యాయు లకు 12వ వేతన కమిటీ నియమించి నూతన పిఆర్సిని అమలు చేయాలి. అంతవరకు 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలి. ఇప్పటివరకు చెల్లించవలసిన పెండింగ్ డీ.ఏ లను విడుదల చేయాలి. ఇటువంటి సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు కార్యవర్గ సభ్యుడు వెంకట్రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, శ్రీనివాసులు, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని
## కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ

మదనపల్లెక్రైం, జూలై 27 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆదివారం నారాయణ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ, ఎఎస్ఎఫ్ యూనియన్ అధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు సమీర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలపాలన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు లేవన్నారు. డివైఈఓ, ఎంఈఓలు ఒక్క ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలను తనిఖీ చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల ఆరోగ్యంను దృష్టిలో వుంచుకుని కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, ఎఎస్ఎఫ్‌ల అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సుల్తాన్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర విజయంపై జనసేన సంబరాలు

మదనపల్లెక్రైం, జూలై 27 ప్రభాతవార్త :



ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నటించిన హరహరవీరమల్లు చిత్రం విజయవంతం కావటంతో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అధ్వర్యంలో జనసైనికులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం థియోటర్ వద్ద కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జనసైనికులు భవ్య, సందీప్‌రెడ్డి, హరినాథ్, ఉమేష్, దామోదర్, నవీన్, గంగాధర్, ప్రసాద్, రమణ, చిరంజీవి, దేవేంద్ర, రేవంత్, నగీనా, రాజా పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన నాయకులు

రామసముద్రం జూలై 27 ప్రభాతవార్త

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన స్వగృహంలో ఆదివారం రామసముద్రం మండల వైసీపీ నాయకులు మాజీ జిల్లా వైసీపీ ఎక్స్ క్యూటివ్ మెంబెర్ కొండూరు కృష్ణారెడ్డి, యూత్ కన్వీనర్ బాలాజీ కార్యకర్తలు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కక్షపూరితంగా అరెస్ట్ చేశారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించినట్లు తెలిపారు. అందరూ ధైర్యంగా ఉండాలని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లో పాల్గొన్నా కొండూరు కృష్ణా రెడ్డి, మాజీ వైసీపీ జిల్లా ఎక్స్ క్యూటివ్ బాలాజీ, సిపి. రమణ, చెంగప్ప, ముని రాజ తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్‌కేర్ ఫార్మిసిచే పలువురికి సన్మానం

మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :



పూజలకు హాజరైన ప్రముఖులు

పట్టణంలోని కదిరిరోడ్డులోని శ్రీక్రిష్ణ కళ్యాణ మండపంకు ఎదురుగా ప్రారంభమైన లైఫ్ కేర్ మెడికల్ స్టోర్ యాజమాన్యం ఆదివారం పలువురిని శాలువలతో సన్మానించింది. లైఫ్ కేర్ ఫార్మసి యాజమాన్యం ఉపేంద్ర, రాజశేఖర్, ప్రసాద్‌లు పట్టణ ప్రముఖులను పార్మసి ప్రారంభోత్సవానికి ఆహ్వానించి సన్మానించారు. మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, ఎమ్మెల్యే సోదరుడు షంషీర్, సిరివేలి చరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ శేషు, బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్‌లకున శాలువ కప్పి సన్మానం చేశారు.

## అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె.బాషా

మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :



నివాళులర్పిస్తున్న దృశ్యం

మాజీ రాష్ట్రపతి, భారతరత్న, ప్రముఖ సైంటిస్టు దివంగత నేత అబ్దుల్‌కలాంను ప్రతి ఒక్కరూ ఆదర్శవంతంగా తీసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ ఎస్‌కె.బాషా తెలిపారు. అబ్దుల్‌కలాం వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో జన్మించిన అబ్దుల్‌కలాం చిన్నతనం నుంచి క్రమశిక్షణతో విద్యాను అభ్యసించి రాష్ట్రపతి స్థాయికి చేరారన్నారు. దేశాభివృద్ధి కోసం ఆయన ఎన్నో సేవలు చేశారన్నారు. విజ్ఞానంలో అత్యున్నత స్థాయికి చేరి దేశ అధ్యక్షునిగా అభివృద్ధి మార్గాన్ని చూపిన మహావ్యక్తి అన్నారు. రాష్ట్రపతి హోదాలో ఉన్నప్పటికి సాధారణ ప్రజలకు, విద్యార్థులకు దగ్గర అయ్యారన్నారు. విజ్ఞానాన్ని విద్యార్థుల కళలకు శక్తినిచ్చే విధంగా ఆయన జీవించారన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్‌గాజుఖాన్, సయ్యద్‌అజంతుల్లా, షమీర్, గౌస్‌బాషా పాల్గొన్నారు.

## ఎఫ్‌సి సేవలు ఆర్టీఏ కార్యాలయంలోచే చేయాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఆటోలకు స్థానికంగా ఉన్న మదనపల్లె ఆర్టీఏ కార్యాలయంలోనే ఎఫ్‌సి సేవలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలకు రాయచోటిలో ఎఫ్‌సి చేయించుకునే విధానాన్ని రద్దు చేసి స్థానికంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయంలోనే ఎఫ్‌సి చేయాలన్నారు. 70కిలోమీటర్ల దూరంలోని జిల్లా కేంద్రంలో ఎఫ్‌సి చేయడం వల్ల డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మదనపల్లె ఆర్టీఏ కార్యాలయంలోనే ఎఫ్‌సి సేవలు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆర్టీఏ కార్యాలయం వద్ద ఆటోవర్కర్స్ యూనియన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నాకు ఇతర వాహనాల డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి షలీం బాషా, సహాయ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌నాయుడు, మహబూబ్‌బాషా, ఖాదర్‌బాషా, రఫి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం జీవితాంతం కృషి

తొండూరు జూలై 27 ప్రభాతవార్త:

భారతదేశంలో రైతు లేనిదే దేశం లేదని అందువల్ల రైతుల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర పేర్కొన్నారు. తొండూరు మండలం గంగనపల్లె వ్యవసాయ క్షేత్రంలో రీసెర్చ్ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యపుత్ర ఆర్గానిక్ పంట పురుగుమందను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లతోటలరైతులుసకాలంలో సరైన సూచనలు సలహాలు లేక చేతికి వచ్చిన పంటను ఎన్నోసార్లు కోల్పోవడం గమనించానన్నారు. ఈ క్రమంలోనే తాను రైతుల కోసం సూర్యపుత్ర బయో ఆర్గానిక్ మందును తయారు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్లూ క్రాఫ్ట్ ఎండి రాంబాబు, ధరణి బయో ఆర్గానిక్ సీఈవో సతీష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సానా కొండారెడ్డి, చక్రపాణి హాస్పిటల్ ఎండి డాక్టర్ చక్రపాణి, పలువురు శాస్త్రవేత్తలు వివిధ ప్రాంతాల నుంచి రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## టీడీపీతోనే సుపరిపాలన

గాలివీడు, జులై 27(ప్రభాతవార్త):



తెలుగుదేశం ప్రభుత ంతోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూలికుంట గ్రామం ఈడిగపల్లె దళితవాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఆయన సోదరుడు నియోజకవర్గ టీడీపీ నాయకులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పూలికుంట బోరెడ్డిగారిపల్లె పంచాయతీ పరిధిలోని 222 పోలింగ్ బూత్‌లో గడప గడపకి కార్యక్రమం పూర్తయిందని 223 బూత్‌లో 75 శాతం పైబడి పూర్తయిందన్నారు. మూడు పోలింగ్ కేంద్రాలలో తొందరలో ఈ కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, సీనియర్ టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, యువగళం సభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు శివశంకర్, వెంకటరమణ, డీలర్ టోపీవలిసాబ్, ఎఫ్ఏలు మహేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, టీడీపీ నాయకులు నాగార్జున, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఐరన్ రాక్‌లు, కంప్యూటర్ విరాళం

సిద్ధవటం జూలై 27 ప్రభాతవార్త:

ఆదివారం 11వ ఎ.పి.స్పెషల్ పోలీస్ బెటాలియన్ భాకరపేట లో కమాండెంట్ ఆనంద రెడ్డి మరియు హెచ్. సతీష్ కుమార్, కడపలోని HPCL చీఫ్ డిపో మేనేజర్ బీశిదిలి అధికారులు విరాళంగా ఇచ్చిన ఐరన్ రాక్‌లు మరియు కంప్యూటర్ సిస్టమ్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ శ్రీ కె. ఆనంద రెడ్డి మట్లాడుతు ఐరన్ రాక్‌లు యూనిట్ ఆసుపత్రికి ప్రయోజనం చేకూరుస్తాయి, అయితే కంప్యూటర్ సిస్టమ్స్ యూనిట్ స్కూల్‌లోని విద్యార్థులకు అభ్యాస అనుభవాన్ని మెరుగుపరుస్తాయి తేలిపారు. ఈ కార్యాక్రమంలో RIs, RSIs, ARSIs, మరియు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.



# జగన్ పాలనా దక్షతను చూసే వైకాపాలో చేరిన సతీష్ రెడ్డి



. మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

పులివెందుల, జూలై 27 , ప్రభాత వార్త:

జగన్ పాలనా దక్షతను చూసే వైకాపాలో చేరిన సతీష్ రెడ్డి చేరారు అని మీ పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌ను ఓడించేందుకు బిటెక్ రవి వైకాపా నాయకులతో సంప్రదింపులు చేయలేదా అని,కేవలం లోకేష్ మెప్పు కోసమే సతీష్ రెడ్డిపై టీడీపీ నేతల ఆరోపణలు చేస్తున్నారు అని,కోట్ల విలువ చేసే బేరైటీస్‌ని తరలించి వాటాలు పంచుకున్నది వాస్తవం కాదా అని ప్రాజెక్టులో పుష్కలంగా నీరున్న ఇవ్వలేని గతి మీది అని పులివెందుల వైసీపీ నాయకులు టీడీపీ నేతలు రాంగోపాల్ రెడ్డి బీటెక్ రెవల్ పై మండిపడ్డారు. పట్టణంలోని స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ సతీష్ రెడ్డి మనస్తత్వం పులివెందుల ప్రజలకు తెలియంది కాదు, లోకేష్ మెప్పు కోసమే సతీష్ రెడ్డి పై పులివెందుల టీడీపీ నాయకులు ఒకరికిమించి ఒకరు బురద జల్లే, దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు అని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి గురించో మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు అని మన పులివెందులలోనే అభం శుభం తెలియని మైనర్ విద్యార్థులపై అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టించిన దుస్థితి టీడీపీ టిడిపి నాయకులు అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో భయభ్రాంతులకు లోను చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నది టిడిపి ప్రభుత్వ మే అన్నారు. చంద్ర బాబు ధోరణి తెలుసుకుని బీటెక్ రవి కూడా యూటర్న్ తీసుకునే ఒక రోజు రానే వస్తుందన్నారు. బీటెక్ రవి 2014 లో మరియు మా పార్టీ అధికారం లో ఉన్నప్పుడు పార్టీ మారీ జగన్ పంచన చేరాలని వాస్తవం కాదా అన్నారు. మన ప్రాంతంలో ఉన్న అన్ని నీటి ప్రాజెక్టలలో నీరు పుష్కలంగా ఉన్నా పులివెందులలో రైతులకు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతుంటే వారి గోడు ఏమాత్రం అయినా పట్టించుకున్నారా అని ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయని అధికారులు చెబితే పట్టించుకునే నాథుడే లేరన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, వేముల మండల కన్వీనర్ సాంబశివా రెడ్డి, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, జెడ్పిటిసి బయపు రెడ్డి,తొండూరు మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి, పులివెందుల మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ సర్వోత్తమ రెడ్డి, లింగాల మండల కన్వీనర్ బాబు రెడ్డి,వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, జిల్లా నాయకులు నూరుల్లా, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు స్మార్ట్ మీటర్లను
## ఎందుకు సమర్థిస్తున్నారో సమాధానం చెప్పాలి

బద్వేలు, జూలై 27, ప్రభాతవార్త



తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తామని చెప్పి నేడు కూటమి ప్రభుత్వం ఎందుకు సమర్థిస్తుందో సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం ఆదాని సేవలో మునిగి తేలుతూ స్మార్ట్ మీటర్లు బిగించి రాష్ట్ర ప్రజానీకాన్ని నిలువునా ముంచుతున్నదని, మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్ల విధానాన్ని తొలగిస్తామని ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలగొట్టండి అంటూ ఎన్నికల సభలలో ఆర్భాటపు ప్రగల్బాలు పలికిన నారా లోకేష్ నేడు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగిస్తుంటే ఎక్కడ దాక్కున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వ్యాపార సముదాయాలకు, దుకాణాలకు నూతన స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రియ పూర్తి చేశారని, తదుపరి నివాస గృహాలకు, అపార్ట్మెంట్ లకు స్మార్ట్ మీటర్లు బిగించుటకు సన్నాహాలు చేస్తున్నారని, ఇదే జరిగితే భవిష్యత్తులో గృహ యజమానులకు గుదిబండగా మారనున్నదని, ఇప్పటికే విద్యుత్ బిల్లులు తడిచి మోపెడై భారంగా మారాయని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగించిన కరెంటు బిల్లు కన్నా అదనంగా భారాలు పడుతున్నాయని,వీటిని భరించలేని స్థితిలో ఉన్నారన్నారు. ప్రజలందరూ ఏకతాటిపై దీనిని వ్యతిరేకించాలని వారు కోరారు. తక్షణమే కూటమి ప్రభుత్వ పెద్దలు స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని రద్దుచేసి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, రామరాజు, బాబు, విజయరావు, నారాయణ, మరియు నియోజకవర్గ నాయకులు చంద్రపాల్, పాండు, చెన్నయ్య, దైవాదీనం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువల మొక్కలు నాటండి

పులివెందుల, జూలై 27, ప్రభాత వార్త:



సన్మానిస్తున్న మానవతా సంస్థ సభ్యులు

సమాజంలో నైతిక విలువలు పెంపొందించే దిశగా మానవ తా సంస్థ విస్తృతంగా కృషి చేయాలని ఏపీ ఎస్పీ డీసీ పిఎల్ తిరుపతి విభాగ రిటైర్డ్ ఎస్ ఈ మాజీ డైరెక్టర్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన పులివెందులలో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన విశిష్ట అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మానవీయ విలువల మొక్కలను ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల్లో నాటాలన్నారు. మానవతా సంస్థ సాంకేతికను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సేవాభావంతో సమాజ సేవ చేయాలన్నారు, ముఖ్య అతిథిగా విచ్చేసిన లీలావతి వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు పతన వుతున్నాయి అని ముఖ్యంగా పిల్లల్లో అవి కనిపించలేదన్నారు, మానవత కృషి ఎంతో అవసరమన్నారు. సంస్థ చైర్మన్ డి. వి.కొండారెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ పనితీరును సాధక బాధలను విపులంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ సాంబశివరెడ్డి కన్వీనర్ బివి కృష్ణారెడ్డి ,అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ శేషయ్య ,అల్పాహార దాత రిటైర్డ్ హెడ్మాస్టర్ జోగేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## మానవత సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

సుండుపల్లె, జూలై 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని డి గుల్లవాళ్ళపల్లెకు చెందిన జ్యోతి 16 సంవత్సరాల అమ్మాయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు సెయింట్ జాన్ హాస్పిటల్ నందు చికిత్స ఉన్నది ఆ అమ్మాయి చికిత్సకు దాదాపు 15 లక్షలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ వారు చెప్పారు ఈ విషయాన్ని గమనించిన మానవతా సంస్థ వారు చైర్మన్ గంగిరెడ్డి గారి 10,000 తో సహ మొత్తం 17,000 అమ్మాయికి నగదు రూపంలో ఉదయం అందజేయడం జరిగిందని మానవతా సంస్థ కోశాధికారి నరసింహులు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



ప్రొద్దుటూరు అర్బన్, జులై 27, ప్రభాత వార్త :

ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో హోమ్ అధ్యక్షులు కెజె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి వారితో ఉచిత వెద్య శిబిరం ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఎన్జీవో హోంలో నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 156 మంది ఉద్యోగులకు బిపి, షుగర్, గుండెకు సంబంధించిన ఈసిజి, 2డి ఎకో పరీక్షలు చేయడమే కాకుండా ప్రతి ఒక్కరిని ముగ్గురు డాక్టర్ లు పరీక్షించారు. పలువురికి బిపి, షుగర్ ఉన్నట్లు గుర్తించారు. అలాంటి వారు అందరికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ, డాక్టర్ బిఎల్ఎన్ రెడ్డి, డాక్టర్ నాగశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నరసింహారావు, పిఆర్ఓ ప్రతాప్, మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్జీవో అధ్యక్షులు రఘురామిరెడ్డి ఉద్యోగుల కోరిక మేరకు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామసుబ్బయ్య, సహా అధ్యక్షులు సదాశివయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు మధు, శివ జాయింట్ సెక్రెటరీలు రాజశేఖర్, మహేశ్వరయ్య, నాగార్జున హౌస్ బిల్డింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి, విమన్స్ వింగ్ చైర్మన్ జయమ్మ, కో చైర్మన్ సావిత్రమ్మ, పాపిరెడ్డి పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువు సమస్యపై మంత్రికి వినతి

ఒంటిమిట్ట జూలై. 27( ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కడప జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం కడప చెన్నై ఒంటిమిట్ట ప్రధాన రహదారిలో వెళుతున్న నేపథ్యంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను కలవడం జరిగింది. ఒంటిమిట్ట చెరువు వెల్లువెత్తిన నీటి సమస్యపై స్థానిక సమస్యలపై వినతి పత్రం అందించారు. సోమశిల వెనుక జలాల పైపులైను సాంకేతిక లోపం వల్ల పైపులు మాటిమాటికి పగిలిపోతూ దెబ్బతింటున్నాయని కావున పైపులైనుకు మరమ్మత్తులు చేయించి వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువులో నింపే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఒంటిమిట్ట చెరువు పైప్ లైన్ సమస్య, స్థానిక సమస్యల గురించి ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి ఆ సమస్యలని ప్రభుత్వం ద్వారా తీరుస్తామని నాయకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి, కాంట్రాక్టర్ ఎస్ వెంకటరమణ, ఒంటిమిట్ట చెరువు సంఘం ప్రెసిడెంట్ పాటూరి. గంగిరెడ్డి, కొత్తపల్లి .బొబ్బిలి రాయుడు, రోశయ్య తదితర నాయకులు ఉన్నారు.

## రాజంపేటకు నిలిచిన అన్నమయ్య ప్రాజెక్టు నీటి సరఫరా

రాజంపేట, జూలై 27 ప్రభాతవార్త



రాజంపేట పట్టణానికి తాగునీరు అందించే అన్నమయ్య ప్రాజెక్టు నీటి సరఫరా నిలిచిపోయింది. శనివారం అర్ధరాత్రి హస్తవరం వద్ద నీటి సరఫరా పైప్ లైన్ దెబ్బతింది. ఒకసారిగా నీరు పైకి ఎగ చిమ్మింది. రాత్రివేళ స్థానికులు చూసి నీటి సరఫరా సిబ్బందికి ఫోన్ చేసినా వారు స్పందించలేదు. ఎంతో అక్కడి యువకులు నేరుగా అన్నమయ్య ప్రాజెక్టుకు వద్దకు వెళ్లి అక్కడ నుంచి నీటి సరఫరా రాజంపేటకు వెళ్లకుండా నిలిపివేశారు. దీంతో పట్నానికి నీటి సరఫరా పోయింది. మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి నీటి సరఫరా పునరుద్ధరించినందుకు దెబ్బతిన్న పైపులైను మరమ్మతులు చేయాల్సి ఉంది.

## ఎంపీ అరెస్టకు నిరసన



పీలేరు జూలై 27 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలికిరి మండల ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, , ఆధ్వర్యంలో మైనార్టీ పెద్దల సమక్షంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును చేదించుకుని, కడిగిన ముత్యంలా, ఆయురారోగ్యాలతో కేసు నుండి తొందరగా బయట పడాలని సదుద్దేశంతో దువా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ వేంపల్లి బావాజీ యూత్ లీడర్ వేంపల్లి ఫయాజ్ మైనార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాషా, మండల దూదేకుల ప్రెసిడెంట్ నజీర్, వార్డ్ మెంబర్ సైదు, అమన్, వాహీద్, షౌకత్, రెడ్డి భాషా, జాకీర్, నిసార్, షబ్బీర్, వలి, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనం, ఎర్రచందనం దుంగలు స్వాధీనం



పట్టుబడిన వాహనం ఎర్రచందనం దుంగలతో అటవీ సిబ్బంది

పీలేరు జూలై 27 ప్రభాతవార్త:

వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు అటవీ శాఖ క్షేత్రాధికారి జయప్రసాద్ ఆదివారం మీడియాకు తెలిపారు. శనివారం రాత్రి గస్తీలో భాగంగా తమ సిబ్బంది పీలేరు పట్టణ శివారులోని బోడుమల్లువారిపల్లి వద్ద, పీలేరు కర్నూలు జాతీయ రహదారిపై ఉన్న వంతెన సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఓ వాహనం వేగంగా పీలేరు వైపు రావడాన్ని గుర్తించి దాన్ని ఆపేందుకు ప్రయత్నించారన్నారు. అయితే ఆ వాహన డ్రైవర్ ఆగకుండా మరింత వేగంగా ముందుకు దూసుకువెళ్లాడని, అప్పుడు అప్రమత్తమైన తమ సిబ్బంది ఆ వాహనాన్ని ప్రభుత్వ వాహనంలో వెంబడించగా సదరువాహన డ్రైవర్ చీకట్లో వాహనాన్ని ఆపి ఫరారీ అయ్యాడన్నారు. ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 1675 కేజీల బరువు గల నాలుగు ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాహనంతో సహా ఎర్రచందనం దుంగలను తమ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశామని తెలియజేశారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ సబిహాసుల్తానా, ఎఫ్.బి.ఓ శ్రీనివాసన్, బేస్ క్యాంప్ సిబ్బంది, డ్రైవర్ నాగేంద్ర పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కలికిరి, జులై 27, ప్రభాతవార్త:

కలికిరి మండలం మేడికుర్తి జడ్పీహెచ్ఎస్ 1991-96 విద్యాభ్యాసం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం జరిగింది. ఈ విద్యార్థుల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్, మరియు స్టాఫ్ రూంకు స్ట్రాంగ్ గేట్ బహుకరించామన్నారు. కార్యక్రమాన్ని స్కూలు ఐసీహెచ్ఎం పి.ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఆనందరెడ్డి, పీఈటీ లక్ష్మిరెడ్డి, లెక్కల ఉపాధ్యాయుడు బసవయ్య, హెచ్ఎం వెంటరమణారెడ్డి, రిటైర్డ్ ఐసీహెచ్ఎం జాకీర్ అహ్మద్‌లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైఫల్యాలపై సీపీఐ ప్రత్యక్ష పోరాటాలు

**పీలేరు జూలై 27 ప్రభాతవార్త :**



సిపిఐ పీలేరు నియోజకవర్గ సభలో పాల్గొన్న నాయకులు

కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు తెలిపారు. సీపీఐ పీలేరు నియోజకవర్గ 2వ మహాసభ సందర్భంగా స్థానిక క్రాస్ రోడ్డు నుంచి మదనపల్లి రోడ్డు దుర్గా వరకు ఘనంగా ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దుర్గా ఆవరణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని, రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రైతు పెట్టుబడి సాయం డబ్బులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు ఉచిత బస్ పథకం అమలు చేయాలని అన్నారు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీ అమలు చేయాలని, సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడిన కూటమి నేతలు ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగింపు ఎవరి ప్రయోజనాల కోసమో చెప్పాలని కోరారు. హంద్రీ నీవా, గాలేరు నగరి నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని, రైతులకు సాగు నీరు, ప్రజలకు త్రాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. నీటి ఉధృతికి కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించాలని చెప్పారు. అదేవిధంగా కడప బెంగళూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, ప్రజా ఉద్యమాలపై పోలీసు ఆంక్షలు విధించడం మానుకోవాలని కోరారు. ఆగస్టు 10, 11, 12 తేదీల్లో మదనపల్లిలో జరగనున్న సీపీఐ 2వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, సీపీఐ సహాయ కార్యదర్శి నరసింహులు, పివి రమణ, యశోద, శ్రీనివాసులు, డప్పు కళాకారుల సంఘం నాయకులు రమణ, ఏఐటీయూసీ నాయకులు మహబూబ్ అలీ, జలాలుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత సేవలు అభినందనీయం

**పీలేరు జూలై 27 ప్రభాతవార్త :**




సమావేశంలో మాట్లాడుతున్న మానవతా అధ్యక్షులు

మానవత సంస్థ సేవలు అభినందనీయమైనవని విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం. ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఆదివారం పీలేరులో మానవత కమిటీ సమీక్ష సమావేశం ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మానవత సంస్థ చేపట్టే కార్యక్రమాలు సేవాపరంగా, వినూత్నంగా, స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. చైర్మన్ వి. రామచంద్ర, అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ నెలలో లారీ ప్రమాదంలో గాయపడిన అల్లా భక్షుఅనే వ్యక్తికి రూ.5000లు సంస్థ తరపున ఆర్థిక సాయం చేయడం, రూ.40 వేలు విలువచేసే సిమెంట్ బెంచీలను ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాల, దేవాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే నెలలో గత సంవత్సరం పదవ తరగతిలో 570కి పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, కో చైర్మన్ కృష్ణమూర్తి, ,కార్యదర్శి బి.వి. సురేష్, కన్వీనర్ వైవి రమణ, సభ్యులు ఎంఈఓ 2 పోకల తాతయ్య, వెంకటరమణా రెడ్డి, పోతంశెట్టి రమేష్, సుధాకర్ బాబు, అక్రమ్ బాష, గఫార్ సాహెబ్, రహత్ బాష, కలీముల్లా పోస్టల్ జివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ పాస్టేట్ కమిటీ ఎన్నిక

**బద్వేలు అర్బన్, జూలై 27, ప్రభాతవార్త**



బద్వేల్ పట్టణం లోని సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ పాస్టేట్ కమిటీ సెక్రటరీగా ఇమ్మరాజు, విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగదాసరి చెన్నరాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం బద్వేల్ లోని సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ నందు డీనరీ చైర్మన్ రెవ.వేల్పుల ప్రసాద్, ప్రెస్బిటర్ రెవ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాస్టేట్ కమిటీ ఎన్నిక జరిగింది. 2025, 28 ట్రైనియం కు గాను కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగదాసరి చెన్నరాయుడు, కౌన్సిల్ మెంబర్స్ గా జనరల్ విభాగం నుండి పెద్దిటి రవి సుధాకర్ బాబు, మహిళా విభాగం నుండి ఎ.మేరీ జయశీల, యూత్ విభాగం నుండి తంబకూరి రాజా లారెన్స్, డీనరీ కమిటీ సభ్యులుగా అల్లూరి సుధాకర్, వీరదాసరి వసుంధర పాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు జింకా శాంతమ్మ, సమ్మెట ఐజయ్య లు నామినేటెడ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఈ కమిటీ మూడు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ విలియం బెనహర్, ట్రెజరర్ చెన్న రాయుడు లు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో తమ ప్యానెల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సిఎస్ఐ సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తమ కమిటీ ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధికి పాటుపడతామని, పారదర్శకంగా పాలన సాగిస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**దువ్వూరు, జూలై 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయతీలో సి.బయన పల్లె వద్ద దాబా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొర్రపాటి మహబూబ్ షరీఫ్ (52) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి..మహబూబ్ షరీఫ్ సి.బయనపల్లె వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌లో తన మోటార్ సైకిల్‌కు పెట్రోల్ నింపుకొని తిరిగి వస్తూ క్రాసింగ్ అవుతుండగా ఆళ్లగడ్డ నుండి మైదుకూరుకు పోవు కారు అతి వేగంగా ఢీకొంది. దీంతో మహబూబ్ షరీఫ్ అక్కడిక్కడే మరణించాడు. ఢీకొన్న కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కుమారుడు వసీం అక్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ భూషణం తెలిపారు.

## విత్తనాల విక్రయాలపై నిఘా ఉంచాలి

**దువ్వూరు, జూలై 27, ప్రభాతవార్త:**

ప్రస్తుతం కేసీ కాలువ పరిధిలో వరి విత్తనాలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ విత్తన విక్రయాలపై వ్యవసాయ శాఖ నిఘా ఉంచాలని రైతులు కోరుతున్నారు. గతంలో వరి విత్తనాల విక్రయాల్లో రైతులకు సరిగా మొలకెత్తకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. కేవలం వ్యవసాయ శాఖ వరి విత్తనాల సమయంలో శాంపిల్స్ సేకరించి విత్తనం మొలక శాతాన్ని పరీక్షిస్తున్నారే తప్ప ఇతరత్రా ఎటువంటి నిఘా ఉంచడం లేదు. గతంలో అయితే ప్రభుత్వమే వరి విత్తనాలను కొద్దిమేర విక్రయించింది. ఈ ఏడాది మండలంలో ప్రభుత్వం ద్వారా ఎక్కడ విక్రయాలు జరగలేదని చెప్పవచ్చు. దీంతో ప్రైవేటు వ్యాపారస్థులు వివిధ ప్రాంతాల నుండి వరి విత్తనాలను తీసుకొని వచ్చి విక్రయిస్తున్నారు. అవి నాణ్యతా పరంగా ఉన్నాయో లేదా మొలకశాతం ఎంత ఉందా అని పరీక్షలు జరుపుతున్నారో లేదా తెలియడం లేదు. ఎక్కడి నుంచో తేవడంతో వాటిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై వ్యవసాయ శాఖ తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం వరి విత్తనాల కోసం ఆళ్లగడ్డ, నంద్యాల, ఖాజీపేట తదితర ప్రాంతాలకు వెళ్లి రైతులు తెచ్చుకుంటున్నారు. దువ్వూరులో కొంతమంది వ్యాపారస్థులు విత్తన లైసెన్సులు కలిగి విక్రయిస్తున్నారు. కనీసం మొలక శాతం ఎలా ఉంది ఎటువంటి విత్తనాలు అమ్ముతున్నారో వ్యవసాయ శాఖ నిఘా ఉంచవలసిన అవసరం ఉంది.

## వెల్లటూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా సురేంద్రారెడ్డి

**పెండ్లిమర్రి, జూలై 27, ప్రభాతవార్త:**

మండలంలోని వెల్లటూరులోని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా పాత సంగటిపల్లెకు చెందిన గొల్లయ్యగారి సురేంద్రారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, అలాగే రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సురేంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం జరిగింది. రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించి సహకరిస్తానని వారు తెలిపారు. పార్టీకి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అప్పుడే వారికి గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పుష్పలతా దేవి, సీనియర్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్, వేణుమాధవ్‌రెడ్డి, మహ్మద్, వెంకటేశ్వర్లు, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, అన్నమయ్య, కిశోర్‌రెడ్డి, అంజలి, నాగమల్లారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన ఇన్‌ఛార్జి వేణుగోపాల్‌రెడ్డి, సంఘం సభ్యులు పాలేటిపుష్పరాజు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వ సమ్మేళనం

**పూర్వ విద్యార్థి నంద్యాల వెంకట నాగయ్య**



పూర్వ విద్యార్థులు కలయిక దృశ్యం

**పీలేరు జూలై 28 ప్రభాతవార్త :**

పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం మేడికుర్తి ఉన్నత పాఠశాలలో1991 నుండి1996 సంవత్సరం వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడినప్పటికీ వారు అపూర్వంగా ఒకే చోట చదివిన పాఠశాలలో కలుసుకునేందుకు గత నెల రోజులుగా వెంకట నాగయ్య తో పాటు పలువురు స్నేహితులతో కలిసి అప్పటి చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు ఆదివారం కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు శ్రీనివాసులు వెంకట నాగయ్య ఖాదరవల్లి మరికొందరు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటివరకు చదువుకొని ఉన్నత చదువుల కోసం బయట ప్రాంతాలకు వెళ్లడమే కాకుండా వివిధ రంగాలలో స్థిరపడి సాఫ్ట్వేర్ రంగంలో కొందరైతే ప్రభుత్వ ఉద్యోగులు మరికొందరు బ్రతుకుతెరువు కోసం విదేశాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ స్థిరపడి పిల్లాపాపలతో సుఖ జీవనం గడపటం ఆనందమైన పూర్వ విద్యార్థులు కలుసుకొని అప్పట్లో చదువుకున్న ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని ఒకరికొకరు కలయికతో గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో అప్పట్లో చదువులు చెప్పిన ఉపాధ్యాయులు బసవయ్య గురునాథ కృష్ణారెడ్డి, ఆనందరెడ్డి ,జాకీర్ హుస్సేన్ లతోపాటు విద్యార్థులు చెన్నకేశవరెడ్డి ఖాదర్ వల్లి షఫీ ఉల్లా శివ కుమార్ రెడ్డి సంగీత వంశీ ప్రియ శశికళలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అన్నమాచార్యలో ఇంటెలిజెన్స్‌పై గెస్ట్ లెక్చర్

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, సిఎస్ఈ ( ఏఐ ) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ ఫౌండేషన్స్ ఫ్రాంటియర్స్ అండ్ ఫ్యూచర్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి.ఎన్. వివేకానంద, అసోసియేట్ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( విట్), వేలూరు హాజరై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రాథమిక అంశాలు, తాజా పరిశోధనల ధోరణులు, పరిశ్రమలలో ఏఐ ప్రాముఖ్యత, భవిష్యత్తులో దీని పాత్ర గురించి ఆయన వివరంగా వివరణ ఇచ్చారు. విద్యార్థులు ఏ రంగాల్లో నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి, పరిశోధనలో ఎలా భాగస్వాములు కావాలి అనే అంశాలపై స్పష్టతనిచ్చారు. ఈ గెస్ట్ లెక్చర్ విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు, ఏ ఐ రంగంపై అవగాహనను పెంపొందించింది. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎన్.వి. నారాయణ గారు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎం. సుబ్బారావు సి ఎస్ ఈ ( ఏఐ) విభాగాధిపతి డా. ఎన్. పెంచలయ్య, కోఆర్డినేటర్లు బి. నవీన్ కుమార్, డా. స్వర్ణ సురేఖ పాల్గొన్నారు.

# పెరిగిన టమోటా ధరలు

**మదనపల్లెలో కిలో రూ.50... ఆనందోత్సవాల్లో రైతులు**

**మదనపల్లె, జూలై 27 ప్రభాతవార్త :**



మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

టమోటా ధరలు గత వారం రోజులుగా పెరుగుతుండడంతో రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. ఆదివారం మార్కెట్ యార్డులో మొదటి రకం పదికిలోల టమోటా బాక్స్ రూ.450 నుంచి 500ల వరకు ధర పలికింది. కిలో టమోటా రూ.50లు ధర పలకడం జరిగింది. మార్కెట్‌కు 350మెట్రికల్ టన్నులు టమోటాలు వచ్చాయి. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టపోయిన రైతాంగానికి ఈ ధరలతో ఊరట చెందుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ పెరగడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ టమోటాను రైతులు ఏడాది పొడవునా జీవనాధారపంటగా సాగు చేస్తారు. మదనపల్లె మార్కెట్‌యార్డు నుంచి టమోటాలు తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి. మార్కెట్‌యార్డులో టమోటా వ్యాపార లావాదేవీల్లో వేలాదిమంది కూలీలు జీవనం పొందుతారు. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్‌యార్డున సెక్రటరీ జగదీష్ పలు సౌకర్యాలు కల్పించారు. ముఖ్యంగా తాగునీటిసౌకర్యం, ప్రత్యేకమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణకు కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బందితో చర్యలు తీసుకొంటున్నారు.

## పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రచారం

**పోరుమామిళ్ల రూరల్, జూలై 27ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంవత్సరములో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆదివారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ప్రతి ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రజల్లో సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నిటిని కూటమి ప్రభుత్వం వస్తానే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ను విమర్శించడం మానుకోవాలి..

**కడప కార్పొరేషన్ జూలై 27 ప్రభాతవార్త:**



మంత్రి నారా లోకేష్ ను వైసిపి నేత సతీష్ రెడ్డి విమర్శించడం, వ్యంగ్య వ్యాఖ్యలపై టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జ్ బిటెక్ రవి మండిపడ్డారు. ఆదివారం కడప ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరులతో తెదేపా నాయకులు బీటెక్ రవి మాట్లాడుతూ సతీష్ రెడ్డి వెంట వెళ్లింది కేవలం ఐదు శాతం క్యాడర్ మాత్రమేనని 95 శాతం క్యాడర్ టిడిపి లోనే ఉన్నారని స్పష్టం చేశారు. లోకల్ బాడీ ఎన్నికలలో పోటీకి బయపడే పారిపోయిన వ్యక్తి సతీష్ అని అన్నారు. వైయస్ రాజారెడ్డి హత్య కేసు లో నీ పేరు చంద్రబాబు పుణ్యాన తొలగించిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. మంత్రి లోకేష్ బాబు సతీష్ రెడ్డి ని టార్గెట్ చేయాల్సిన అవసరం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. నీ సొంత మండలం లోనే కాదు నీ సొంత బూతు లోనే నాకు మెజారిటీ వచ్చింది వాస్తవం కాదా అన్నారు. నీపై భౌతిక దాడులు చేసే పరిస్థితి లేదని అవసరం మాకు లేదని, సతీష్ రెడ్డికి ప్రాణహాని ఉండేది వైయస్ కుటుంబం నుంచే ఉందన్నారు. ఏడు ఎన్నికలలో కాంగ్రెస్ , వైసిపి ప్రజాస్వామ్య బద్ధం గా ఎన్నికలు జరిగాయి అంటున్నావ్ నిజమేన.. వెల్పుల సంఘటన లో గన్ మెన్ కాల్పులు జరిపాడా మీరే కాల్పులు జరిపారా .. రెండు ప్రశ్నలకు సూటిగా సమాధానం చెబితే మీ గురించి మాట్లాడటం మానేస్తానన్నారు.

## బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌లా పేకాట ఆడడం నేరం

**(ఆట విడుపు కోసం బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌తో సంబంధం లేకుండా ఆడటం తప్పకాదు-సుప్రీం కోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, జూలై 27 ప్రభాతవార్త :**

జూదం, బెట్టింగులతో సంబంధం లేకుండా ఏదో సరదాగా ఆటవిడుపు కోసం మాత్రం సొంత వారితో పేకాట ఆడటం నైతిక ఉల్లంఘన క్రిందికి రాదని భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం అభిప్రాయపడుతూ బెట్టింగు, గ్యాంబ్లింగ్‌ల కోసం ఆడితే మాత్రం ఖచ్చితంగా అది నేరమే అని స్పష్టం చేసింది. రోడ్డు ప్రక్కన ఏదో సరదాగా ఆట విడుపుగా కాసేపు పేకాట ఆడారనే నెపంతో కర్ణాటకలోని ఎంప్లాయీస్ హౌసింగ్ సొసైటీ బోర్డులో డైరెక్టర్‌ను సభ్యత్వం నుండి తొలగించడం సబబు కాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కర్ణాటకలో ప్రభుత్వ పోర్సలిన్ ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఓ వ్యక్తి ఎన్నికల్లో గెలిచి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో సభ్యత్వం సాధించారు. అయితే రోడ్డు ప్రక్కన పేకాట ఆడారన్న నెపం చూపించి ఆయన పై 200 రూపాయలు జరిమానా విధించి సభ్యత్వాన్ని కూడా రద్దు చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకోగా బాధితుడు సవాల్ చేస్తూ కర్ణాటక హై కోర్టులో పిటీషన్ దాఖలు చేసినంతట బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ హై కోర్టు తీర్పును వెలువరించడంతో సహించలేక బాధితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించగా విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం హౌసింగ్ సొసైటీలో సభ్యత్వాన్ని పునరుద్ధరించాలంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో బాధితుడు పేకాటకు బానిస కాదని, పైగా గ్యాంబ్లింగ్ చేయలేదని, కేవలము విశ్రాంతి వేళ మానసిక ప్రశాంతత కొంకు మాత్రమే పేకాట ఆడారని ధర్మాసనం పేర్కొంది. సరదాగా ఆటవిడుపు కొరకు స్వంత వాళ్ళతో పేకాట ఆడితే నేరంగా పరిగణించవద్దని కూడా తెలుపుతూ పందేలు కాసి పేకాటాడటం నేరం అవుతుందని వినోదం కోసం సరదాగా ఆడితే నైతికంగా అది తప్పు కాదని పేర్కొంటూ 2020 ఫిబ్రవరి 12న ఎన్నికల్లో గెలిచిన డైరెక్టర్ల మండలిలో స్థానం సంపాదించిన ఈ బాధితుడిని కేవలం పేకాట ఆడారన్న ఒకే ఒక్క కారణం చూపించి శిక్షించడం సహేతుకం కాదని ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌లా పేకాట ఆడితే మాత్రం నేరం అవుతుందని, శిక్ష తప్పదని కూడా తెలుపుతూ ఆటవిడుపు కోసం స్వంత వారితో బెట్టింగ్‌తో సంబంధం లేకుండా ఆడటం తప్పు కాదంటూ ఈ తీర్పును వెలువరించింది. (వై.సి. హనుమంతరాయప్ప ఎదిరి స్టేట్ ఆఫ్ కర్ణాటక అండ్ అదర్స్ ఎస్ఎల్‌పి (సి) నెం.3969/2023)

## వెన్నపూస వెంకట రెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

**పులివెందుల,జూలై 27 , ప్రభాత వార్త:**



నేత్రదానం చేస్తున్న కుటుంబ సభ్యులు

నియోజక వర్గంలోని లింగాల మండలం చిన్న కుడాల గ్రామానికి చెందిన వెన్నపూస. వెంకటరెడ్డి (88 సంవత్సరాలు) ఆదివారం మరణించడంతో ఆయన భార్య కామాక్షమ్మ, కుమారుడు వేణుగోపాల్ రెడ్డి, కుమార్తెలు అన్నపూర్ణ, జయప్రద, అరుణకుమారి, కోడలు పద్మావతి, అల్లుళ్ళు సుదర్శన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శివ నారాయణ రెడ్డి, మనవడు శ్రీనివాస్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ అరవింద్‌తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఒక మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం నేత్రదానం పై అవగాహన కలిగి నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. నేత్రదానం చేయదలచుకున్న వారు 9966509364 కి సంప్రదించగలరని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పునః ప్రతిష్ట

**చాపాడు. జూలై 27. ప్రభాతవార్త :**

మండలంలోని చియ్యపాడు ఎస్సీ కాలనీ యందు ఆదివారం శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి, నాగుల పునః ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట దాతల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు ప్రత్యేక పూజలు, ధాన్యాధివాసము, కలశపూజ, హోమం నిర్వహించారు అనంతరం శ్రీనివాస సౌండ్ సర్వీస్, సప్లయర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.









కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్, చక్రాయపేట

అన్నమయ్య జిల్లా

వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 31.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప. సెల్ నెం. 9848787289, 8919566086